# భారీ ధరకు అమ్ముడైన డబుల్ ఇస్మార్ట్ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులు.. ఎన్ని కోట్లంటే..



డబుల్ ఇస్మార్ట్ సినిమా ఓటీటీ డీల్ జరిగింది. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు భారీ ధర దక్కింది. రామ్ కెరీర్లో ఇప్పటి వరకు ఇదే అత్యధికం.భారీ ధరకు అమ్ముడైన డబుల్ ఇస్మార్ట్ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులు.. ఎన్ని కోట్లంటే..

డబుల్ ఇస్మార్ట్ చిత్రానికి జబ్ విపరీతంగా ఉంది. ఎనర్జిటిక్ స్టార్ ఉస్తాద్ రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న ఈ మూవీపై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. ఇప్పటి వరకు వచ్చిన రెండు పాటలు చార్ట్‌బస్టర్లు అవడంతో ఇంకా హైప్ వస్తోంది. పూరి జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్న డబుల్ ఇస్మార్ట్ మూవీ ఆగస్టు 15వ తేదీన థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ మూవీకి ఇప్పుడు ఓటీటీ డీల్ కూడా జరిగింది. దక్షిణాది భాషల స్ట్రీమింగ్ హక్కులకు భారీ ధర వచ్చింది.డీల్ వివరాలివే

డబుల్ ఇస్మార్ట్ సినిమా దక్షిణాది భాషల డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ ప్లాట్?ఫామ్ సొంతం చేసుకుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం భాషలను డిజిటల్ రైట్స్‌ను రూ.33కోట్ల భారీ ధరకు ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. థియేట్రికల్ రన్ తర్వాత తమ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు తీసుకొచ్చేలా మేకర్లతో ఒప్పందం కుదుర్చుకుంది.

డబుల్ ఇస్మార్ట్ మూవీ హిందీ వెర్షన్ ఓటీటీ డీల్ ఇంకా జరలేదు. హిందీ హక్కులను ఏ ఓటీటీ తీసుకుంటుందో చూడాలి. హిందీలోనూ ఈ చిత్రానికి మంచి డీల్ వస్తుందని మూవీ టీమ్ ఆశలుగా ఉన్నాయి. అలాగే, ఈ మూవీకి తెలుగు సహా ఇతర భాషల శాటిలైట్ హక్కుల డీల్ కూడా ఇంకా జరగాల్సి ఉంది.దక్షిణాది భాషల ఓటీటీ హక్కులకు డబుల్ ఇస్మార్ట్ మూవీకి రూ.33 కోట్లు వచ్చాయి. అయితే, రామ్ పోతినేనికి ఇదే ఓ రికార్డు. ఆయన ఇప్పటి వరకు చేసిన చిత్రాలతో పోలిస్తే ఈ మూవీ ఓటీటీ డీలే అత్యధికం. హిందీ వెర్షన్ అమ్ముడుపోయాక ఈ నంబర్ మరింత పెరుగుతుంది.డబుల్ ఇస్మార్ట్ గురించి..

డబుల్ ఇస్మార్ట్ మూవీలో రామ్?కు జోడీగా సరసన కావ్య థాపర్ హీరోయిన్?గా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్, షాయాజీ షిండే, బానీ జే, అలీ, గెటప్ శ్రీను, మార్కండ్ దేశ్?పాండే, ఉత్తేజ్ కీరోల్స్ చేస్తున్నారు. ఈ మూవీకి స్టార్ డైరెక్టర్ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు మాస్ పాటలు దుమ్ముదులుపుతున్నాయి.

డబుల్ ఇస్మార్ట్ మూవీని పూరి కనెక్ట్స్ పతాకంపై దర్శకుడు పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ కలిసి నిర్మిస్తున్నారు. లైగర్‌తో గట్టి దెబ్బ ఎదుర్కొన్న పూరి జగన్నాథ్.. డబుల్ ఇస్మార్ట్ మూవీతో మళ్లీ గెలుపుబాట పట్టాలని పట్టుదలగా ఉన్నారు. ఈ చిత్రం ఆగస్టు 15న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో థియేటర్లలో విడుదల కానుంది.2019లో వచ్చిన బ్లాక్?బస్టర్ అయిన ఇస్మార్ట్ శంకర్ చిత్రానికి సీక్వెల్?గా డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతోంది. రామ్ పోతినేని - పూరి జగన్నాథ్ కాంబో మరోసారి ఈ మ్యాజిక్ రిపీట్ చేస్తుందని వారి ఫ్యాన్స్ ఆశతో ఉన్నారు. మాస్ ట్రీట్ అంటూ వేచిచూస్తున్నారు. పుష్ప 2 సినిమా డిసెంబర్ 6వ తేదీకి వాయిదా పడటంతో వెంటనే ఆగస్టు 15ను డబుల్ ఇస్మార్ట్ ఫిక్స్ చేసుకుంది. రవితేజ 'మిస్టర్ బచ్చన్?'తో బాక్సాఫీస్ వద్ద డబుల్ ఇస్మార్ట్ మూవీ తలపడనుంది.



### చీరకట్టులో రష్మిక మందన్నా



రంజితమే స్టెప్పులు.. ట్రెండింగ్‌లో విజువల్స్ ఛలో, గీతగోవిందం సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా. పుష్ప ది రైజ్ సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన ఈ భామకు సోషల్ మీడియాలో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. వారిసు సినిమాలో వచ్చే రంజితమే పాటకు ఏ స్థాయిలో రెస్పాన్ వచ్చిందో తెలిసిందే. ఈ ముద్దుగుమ్మ మరోసారి రంజితమే పాటకు స్టెప్పులేసి ఔరా అనిపించింది.కేరళలో జరిగిన ఓ ఈవెంట్‌లో చీరకట్టులో క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో స్టేజ్‌పై డ్యాన్స్ చేస్తుంటే చూసేందుకు రెండు కండ్లు చాలవా అన్నట్టుగా ఉన్నాయి విజువల్స్. రష్మికమందన్నా మలయాళంలో ఒక్క సినిమా కూడా చేయలేదు. అయినప్పటికీ భాషతో సంబంధం లేకుండా ఎంతగానో ప్రేమించే అభిమానులున్నారని తాజా విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. రష్మిక ప్రస్తుతం అల్లు అర్జున్-సుకుమార్ కాంబినేషన్‌లో పుష్పకు కొనసాగింపుగా వస్తున్న పుష్ప..ది రూల్ సినిమాలో నటిస్తోంది. దీంతోపాటు రాహుల్ రవీంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ నటిస్తోంది.

# రాయన్ రివ్యూ - హీరోగా, డైరెక్టర్‌గా ధనుష్ చేసిన యాక్షన్ మూవీ ఎలా ఉందంటే?



ధనుష్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన రాయన్ మూవీ శుక్రవారం థియేటర్లలో విడుదలైంది. ఈ మూవీ ఎలా ఉందంటే?రాయన్ రివ్యూ తమిళంలో వైవిధ్యతకు కొత్తదనానికి పెట్టింది పేరు ధనుష్. ప్రతి సినిమాలో పాత్రల పరంగా ప్రయోగాలు చేస్తుంటాడు. ధనుష్ హీరోగా నటించిన 50వ మూవీ రాయన్. యాక్షన్ ఎంట్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీకి ధనుష్ స్వయంగా దర్శకత్వం వహించాడు. సందీప్‌కిషన్ దుషారా విజయన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రల్లో నటించారు.తెలుగు, తమిళ భాషల్లో శుక్రవారం ఈ మూవీ రిలీజైంది. రాయన్ ఎలా ఉంది? దర్శకుడిగా, నటుడిగా ధనుష్ ఈ యాక్షన్ మూవీతో ప్రేక్షకులను మెప్పించాడా? లేదా?

అంటేరాయన్ (ధనుష్) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోతాడు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నడుపుతూ తమ్ముళ్లు ముత్తువేల్ (సందీప్‌కిషన్), మాణిక్యం (కాళిదాస్ జయరాం)తో పాటు చెల్లెలు దుర్గ (దుషారా విజయన్)ను కష్టపడి పెంచుతాడు. రాయన్ ఏరియాలో దురై, సేతురామన్ (ఎస్‌జే సూర్య) గ్యాంగ్స్ ఆధిపత్యం కోసం గొడవలుపడుతుంటాయి.దురై అడ్డు తొలగించుకొని ఆ ఏరియాను తన గుప్పిట్లోకి తెచ్చుకోవాలని సేతురామన్ ప్రయత్నాలు చేస్తుంటాడు. దురై హత్యతో అనుకోకుండా ఈ గ్యాంగ్‌స్టర్ గొడవల్లోకి రాయన్ రావాల్సివస్తుంది. అలా ఎందుకు జరిగింది?దురైని చంపింది ఎవరు? తమ్ముళ్లతో పాటు చెల్లెలు ప్రాణంగా బతికిన రాయన్‌కు వాళ్లే ఎందుకు ఎదురు తిరగాల్సివస్తుంది? రాయన్‌ను చంపాలని సేతురామన్ ఎందుకు అనుకున్నాడు? ఈ గొడవలకు సిటీ పోలీస్ కమీషనర్‌కు (ప్రకాష్ రాజ్) ఎలాంటి సంబంధం ఉంది అన్నదే రాయన్ మూవీ కథ.సక్సెస్ ఫార్ములా...అన్నతమ్ముళ్ల సెంటిమెంట్ ఫార్ములా ఒకప్పుడు బాక్సాఫీస్ వద్ద ఊపు ఊపేసింది. తమ్ముళ్ల బాగుకోసం అన్న ఏన్నో పోరాటాలు, త్యాగాలు చేయడం అనే సెంటిమెంట్ కథలతో రజనీకాంత్, చిరంజీవి, బాలకృష్ణ వంటి స్టార్ హీరోలు పలు సినిమాలు చేసి విజయాల్ని అందుకున్నారు. రాయన్ అదే ఫార్ములాతో వచ్చిన రెగ్యులర్ రివేంజ్ డ్రామా మూవీ.

ట్రీట్‌మెంట్ కొత్తది...రొటీన్ స్టోరీకి తనదైన ట్రీట్‌మెంట్‌తో కొత్తదనం జోడించారు దర్శకుడు ధనుష్. సినిమా కంప్లీట్‌గా రా అండ్ రస్టిక్‌గా సాగుతుంది. మాస్ యాంగిల్ వల్లే సినిమాలో ఫ్రెష్‌నెస్ కనిపించింది. సినిమాలో ధనుష్ క్యారెక్టర్ మొత్తం అండర్‌ప్లేతో సాగుతుంది. అతడికి ఓ భీభత్సమైన ఫ్లాష్‌బ్యాక్ ఏదో ఉంటుందని సస్పెన్స్ క్రియేట్ చేస్తూవెళ్లాడు డైరెక్టర్. సినిమా బోర్‌గా సాగిపోతూ ట్రాక్ తప్పుతుందన్న టైమ్‌లో యాక్షన్ ఎపిసోడ్స్, ఎలివేషన్స్‌తో నిలబెట్టాడు ధనుష్.

రొటీన్‌కు భిన్నంగా...సినిమా ఫస్ట్ హాఫ్ కుటుంబం కోసం ధనుష్ పడే పాట్లు, ముత్తువేల్ లవ్‌స్టోరీ, దుర్గ, మాణిక్యంలతో రాయన్‌కు ఉన్న అనుబంధం చుట్టూ నడుస్తుంది. మరోవైపు దురై, సేతురామన్ మధ్య గొడవలను అంతర్లీనంగా చూపిస్తూ వెళ్లాడు ధనుష్. దురైని చనిపోయే ట్విస్ట్‌తోనే సెకండాఫ్‌పై ఇంట్రెస్టింగ్‌ను కలిగించారు.తమ్ముళ్ల కారణంగా ధనుష్ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? చివరకు అన్నయ్యే ఆ తమ్ముళ్లు ఎదురుతిరిగే సీన్స్ చుట్టూ సెకండాఫ్‌ను ఇంట్రెస్టింగ్‌గా రాసుకున్నాడు. సెకండాఫ్‌లో దుషారా విజయన్‌కు ఇంపార్టెన్స్ ఇవ్వడం బాగుంది. క్లైమాక్స్‌ను రొటీన్‌కు భిన్నంగా ఎండ్ చేశాడు.వందశాతం న్యాయం... పాత్ర ఏదైనా అందులో వందశాతం ఒదిగిపోతుంటాడు ధనుష్. రాయన్‌గా ధనుష్ నటన, లుక్ బాగున్నాయి. గత సినిమాల ఛాయలేవి తన నటనలో కనిపించకుండా చక్కటి వేరియేషన్ చూపించాడు. సందీప్‌కిషన్ ఫుల్‌లెంగ్త్ రోల్‌లో కనిపించాడు. ధనుష్ తనపై పెట్టుకున్న నమ్మకానికి న్యాయం చేసేందుకు అతడి పడిన కష్టం స్క్రీన్‌పై కనిపిస్తుంది.

# జూనియర్ ఎన్టీఆర్‌కు ఒక్క సెకను చాలు, నాకు మాత్రం 10 రోజులు: జాన్వీ కపూర్



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్‌పై దేవర హీరోయిన్ జాన్వీ కపూర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. జూనియర్ ఎన్టీఆర్‌కు ఒక్క సెకను చాలని, అదే తనకు అయితే పది రోజులు పడుతుందని ఉలజ్ మూవీ ప్రమోషన్స్‌లో చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్.

బాలీవుడ్ బ్యూటీ, అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ త్వరలో తెలుగులో ఎంట్రీ ఇవ్వడానికి రెడీగా ఉంది. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాలో నటిస్తూ టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టనుంది. తారక్‌కు జోడీగా జాన్వీ నటిస్తోందని తెలిసినప్పటి నుంచి దేవరపై హ్యూజ్ బజ్ క్రియేట్ అయింది.దాంతోపాటు ఆచార్యతో బిగ్గెస్ట్ ఫ్లాప్ చవిచూసిన కొరటాల శివ దేవర సినిమాను తెరకెక్కించడంతో అందరి దృష్టి దానిపైనే పడింది. అయితే, బాలీవుడ్‌లో వరుస సినిమాలతో దూసుకుపోతోన్న జాన్వీ కపూర్ తాజాగా జూనియర్ ఎన్టీఆర్‌పై ప్రశంసలు కురిపిస్తూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. జాన్వీ కపూర్ ఇటీవల నటించిన బాలీవుడ్ ఉలజ్.స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఉలజ్ సినిమా ఆగస్ట్ 2న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో పలు ఇంటర్వ్యూలు ఇస్తూ ఉలజ్ ప్రమోషన్స్ చేస్తోంది జాన్వీ కపూర్. ఈ ప్రమోషన్స్‌లోనే దేవర గురించి, జూనియర్ ఎన్టీఆర్ గురించి చెబుతూ ప్రశంసలు కురిపించింది బ్యూటిఫుల్ జాన్వీ కపూర్."తెలుగు వారితో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. వారి పనితీరు నాకు చాలా నచ్చింది. వారు కళను, సినిమాను చాలా గౌరవిస్తారు.

ఇతరులతో ఎంతో హుందాగా ప్రవర్తిస్తారు. కథపై నమ్మకంతో పని చేస్తారు. దేవర సినిమా డైరెక్టర్ కొరటాల శివ చాలా ప్రశాంతంగా ఉంటారు. ఇద్ద పెద్ద ప్రాజెక్ట్‌కు ఆయన ఒక కెప్టెన్. ఏ విషయాన్ని అయినా సున్నితంగా చెబుతారు. ఆయనతో కలిసి పనిచేయడం చాలా సులభంగా ఉంటుంది" అని తెలిపింది జాన్వీ కపూర్."దేవరలో నేను జూనియర్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్నాం. తారక్ ఎనర్జిటిక్ హీరో. ఆయన సెట్‌కి రాగానే సందడి వాతావరణం నెలకొంటుంది. అందరూ చాలా ఉత్సాహంగా ఉంటారు. తారక్ రాగానే సెట్‌కు కళ వస్తుంది. ఇటీవల మా ఇద్దరి మధ్య ఓ సాంగ్ షూటింగ్ జరిగింది. ఇందులో ఎన్టీఆర్ ఎనర్జీ చూసి నేను షాక్ అయ్యాను. తారక్ చాలా స్పీడ్ అండ్ ఎనర్జీతో డ్యాన్స్ చేయగలరు" అని జాన్వీ కపూర్ చెప్పింది.

# సైనికుడిగా ప్రభాస్.. కొత్త సినిమాకు ముహూర్తం ఖరారు..!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈశ్వర్ సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో రంగ ప్రవేశం చేశాడు. ఆ తరువాత పలు సినిమాల్లో నటించి తన పురోగతిని సాధించాడు. అగ్ర దిగ్గజ దర్శకుడు రాజమౌళి రూపొందించిన బాహుబలి%-% చిత్రంతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. బాహుబలి-1 ,బాహుబలి-2 తరువాత ప్రభాస్ నటించిన రాధే శ్యామ్, సాహో చిత్రాలు యావరేజీగా నిలవగా.. ఆదిపురుష్ చిత్రం డిజాస్టర్ అనిపించుకుంది.ఏడాది క్రితం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందిన సలార్ సినిమాతో మళ్ళీ ప్రభాస్ భారీ విజయాన్ని సాధించాడు. ఈ మధ్య కాలంలో విడుదలైన కల్కి2898 ఏడీ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు ఈ పాన్ ఇండియా స్టార్. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ అనే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాడు. దీంతోపాటు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం కూడా చేయ్యబోతున్నాడు. అయితే ప్రస్తుతం తదుపరి చిత్రం గురించి మరో ఆసక్తికరమైన న్యూస్ కూడా వైరల్ అవుతుంది.ప్రభాస్ తరువాతి చిత్రంసీతా రామం సినిమాను రూపొందించిన దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే సినిమా రాబోతున్నట్లు ప్రకటించారు. దుల్కర్ సల్మాన్ , మృణాల్ ఠాకూర్ హీరో హీరోయిన్లుగా హను రాఘవపూడి రూపొందించిన సీతారామంచిత్రం ఎంత భారీ విజయాన్ని సాధించిందో అందరికి తెలుసు. అయితే ఈయన దర్శకత్వంలో ఇప్పుడు రాబోతున్న చిత్రంలో ప్రభాస్ ఒక సైనికుడి పాత్ర పోషిస్తున్నారట.

ఈ సినిమా దేశభక్తికి సంబంధించిన సినిమా. ఇది ఒక ఇండియన్ మిలటరీకి సంబంధించిన కథ. ఇందులో పాకిస్తాన్ హీరోయిన్ సాజల్ కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ యార్ని నవీన్, యలమంచలి రవి శంకర్ నిర్మిస్తున్నారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com